# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 30-04-2025 పేజీలు : 7




సాగునీటి పారుదల శాఖ అధికారులకు ప్రభుత్వ స్థలాల

## జాబితాను వెంటనే అందజేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.

నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌధలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మిగతా 4లో...

## భూ భారతి నూతన చట్టంలో

## భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




2 లో..

వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)::


భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుపై దాడి

- సొంత పార్టీ నాయకులే దాడి చేసినట్లు ఆరోపణ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని భార్య



మిగతా 4లో...



6 లో..

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

**ఆత్మకూరు, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. ఆత్మకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన కొమ్ముల నగేష్ (25) ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో తన చెల్లెలు పెళ్లి రోజు సందర్భంగా నీరుకుళ్ళ గ్రామానికి వెళ్ళాడు. కార్యక్రమం ముగించుకొని నీరుకుళ్ళ నుండి పసరగొండ కు టూ వీలర్ పై వెళుతుండగా మంగళవారం తెల్లవారు జామున జాతీయ రహదారిపై దర్గా సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని భారీ వాహనం ఢీ కొట్టడంతో నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

# భూ భారతి నూతన చట్టంలో

# భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)::**
భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి – 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఈ సభాముఖంగా రైతులైన కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ గార్ల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించుటకు మంత్రిగారు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ.. ఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## జీవో నెం3ను చట్టం చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

**వెంకటాపురం,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షన మంగళవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీల రక్షణకై ఏర్పాటు చేసిన చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీలో గిరిజనేతరులకు అన్ని విధాలుగా హక్కులు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో పనిచేస్తున్న వంటి ప్రభుత్వ అధికారులు కూడా గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరించడం వల్లనే ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరులకు హక్కులు కావాలని సుప్రీంకోర్టులో కేసులు వేసి ఆదివాసుల పొట్టలు కొడుతూ జీవో నెంబర్ 3ను కాజేశారని మండిపడ్డారు. జీ.ఓ.ఎంఎస్. నెం.3ను మినీ అసెంబ్లీ అయినటువంటి ట్రైబల్ అడ్వైయిజరీ కమిటీలో,అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను పరిరక్షించుటకై మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాటి నాగరాజు,బొగ్గుల రాజ్ కుమార్,బొగ్గుల ప్రశాంత్,గట్టుపల్లి సంజయ్,పూణేం అర్జున్,తాటి నిఖిల్ పాల్గొన్నారు.

## బీద కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):**



నగరంలోని కాజీపేట బాపూజీ నగర్ కు చెందిన కొల్లూరి అరుణ భర్త చిన్న వయసులోనే మృతి చెందడంతో పిల్లల పోషణ, చదువులు భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి వారు అరుణకు సోమవారం నిత్యవసర సరుకులు అందించి మేమున్నామంటూ భరోసా కల్పించారు. రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, వైట్ల నాగరాజు,దీకొండ అమర్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే ఇండ్లు ఇవ్వాలి

### బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్

**టేకుమట్ల ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి న్యూస్**



ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి అసలైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో మండలంలోని అంబేద్కర్ చౌక్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కు మెమోరాండం అందజేశారు. అనంతరం గోపాల్ మాట్లాడుతూ గ్రామంలోని ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులను పక్కకుపెట్టి,ఇందిరమ్మ కమిటీ నిర్ణయించిన వారికి ఇల్లు ఇవ్వరాదని అధికారులు గ్రామ సభలు నిర్వహించి సర్వే చేసి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిచో మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలచే రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గుర్రపు నాగరాజుగౌడ్,బండారి సమ్మయ్య,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,మండల నాయకులు రామారావు,సంద ప్రభాకర్,దూస రాజయ్య,దేశెట్టి రవీందర్,నాంసాని రమేష్,భూత్ అధ్యక్షులు కనుగంటి వెంకటేష్,బొడ్డు రాజేందర్,మంద వెంకటేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు జాతి ఉన్నతికై పోరాటం చేద్దాం..!

**-తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజు(ముదిరాజ్)**

**-ముదిరాజ్ కులస్తులకు అండగా దారం యువరాజు..**

**-ముదిరాజుల ఆత్మగౌరవ పాదయాత్ర 11వ రోజు మచ్చాపురంలో ముగింపు కార్యక్రమం**

**-యువరాజుకు ఘన స్వాగతం పలికిన ముదిరాజ్ కులస్తులు..పూర్తి మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు రడం భారత్**



**సంగెం,గీసుగొండ,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ముదిరాజ్ హక్కుల సాధన కోసం ముదిరాజుల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం జరుగుతున్న ముదిరాజు ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం రోజున గీసుగొండ మండలంలోని మచ్చాపురం గ్రామంలో ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ పాదయాత్రకు మచ్చాపురం గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు పెద్ద ఎత్తున తరలివచ్చి దారం యువరాజుకు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ కులస్తులను బిసి.డి నుండి బీసీ.ఏ లోకి పునరుద్ధన చేసి,తక్షణమే దానిని బీసీ.ఏ లోకి మార్చాలని అన్నారు.ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ముదిరాజు కులస్తులు సంఖ్యాపరంగా ఆలోచించి ప్రతి సంవత్సరానికి రూపాయలు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు.చెరువు కుంటల పై మత్స్య సంపద పై తెనుగు/ముత్తరాశి/ముదిరాజు,బెస్తా,గంగపుత్ర,గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీచేయాలని కోరారు.మత్స్యకారుల అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు నిధులు మంజూరు చేసి 75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని అన్నారు.తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ పాలకమండలిని నియమించాలని కోరారు.50 సంవత్సరములు నిండిన చేనేత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చినట్టుగానే ముదిరాజు మత్స్యకారులకు కూడా ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్ కులస్తులు విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న కారణంగా ముదిరాజుల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.ఉచితంగా ఇస్తున్న చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలని,సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని కోరారు.రాజకీయ రంగంలో ముదిరాజు కులస్తులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని,తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక్క స్థానం మరియు దాదాపు 10% కార్పొరేషన్లలో ముదిరాజులకు చైర్మన్గా నియమించాలని డిమాండ్ చేశారు

**మచ్చాపురంలో ముదిరాజుల భారీ మద్దతు:**

దారం యువరాజ్ ముదిరాజు చేపట్టిన ముదిరాజు ఆత్మగౌరవ యాత్రకు గీసుకొండ మండలంలోని మచ్చాపురం గ్రామంలో భారీ ఎత్తున మద్దతు లభించింది.ముదిరాజ్ కులంలోని పెద్దలు సంఘాలు అంతా స్వచ్ఛందంగా మద్దతు తెలిపి మీ వెంట మేముంటామని భరోసా ఇచ్చారు.పాదయాత్ర చేస్తున్న దారం యువరాజుకు స్వాగతం పలికేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతు తెలిపారు.

**ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రడం భరత్:**

దారం యువరాజు ముదిరాజ్ చేపట్టిన ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం రోజున సాయంత్రం మచ్చాపురం గ్రామంలో ముగింపు కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రడం భారత్ ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రడం భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా రడం భరత్ మాట్లాడుతూ..ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తా అని,ముదిరాజ్ లను బీసీ డీ..నుండి బీసీ ఎ...కి మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ ముదిరాజ్ సంఘం కులపెద్ద మనిషి లక్క రాములు,సంఘేనేని సాంబయ్య,మత్స్య శాఖ అధ్యక్షులు కంబాల కోటి,ఉపాధ్యక్షులు బొల్లి ప్రభాకర్,కార్యదర్శి లవ కుమార్,చంద్రమౌళి,రామచందర్,ఐలెందర్,సంగినేని క్రిష్ణ,లక్క సరోజన,కుమారస్వామి,సుధాకర్,మల్లయ్య,సాంబమూర్తి,కర్నాకర్ ,ఊకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొత్తగట్టు కోటేశ్వర్,బోనాల కొమురయ్య,బోనాల అశోక్,నకినబోయిన నాగరాజు,మండల సదానందం,బోనాల ఎల్లయ్య,మండల నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడు చంద్రమౌళికి మహతి కవి భూషణ పురస్కారం

**పహాల్గం అమానుషం పై తన కవిత కు దక్కిన అరుదైన గౌరవం**

**చంద్రమౌళికి సహచర ఉపాధ్యాయుల అభినందనలు**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 29** మహతి సాహితి కవి సమ్మేళనం హైదరాబాద్ రవీంద్రభారతి లో సోమవారం 28 న నిర్వహించిన కవి సమ్మేళనం లో గణపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి చంద్రమౌళికి మహతి కవి భూషణ పురస్కారం దక్కింది. ఈ సమ్మేళనం లో తెలుగు రాష్ట్రాల కవులే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తో పాటు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 120 మంది కవులు కవితగానం చేయగా.ఈ కవి సమ్మేళనం లో పహాల్గం అమానుషం పై తన కవిత ను దాసరి చంద్రమౌళి వినిపించారు. తన కవితా గానం తో పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, సినీ గేయ రచయిత సాధనాల వేంకట స్వామి నాయుడు, జానపద కళా అకాడమీ పూర్వ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ వంటి ప్రముఖుల ప్రశంసలు కురిపించారు. అనంతరం పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్ చేతుల మీదుగా ముఖ్య, విశిష్ట అతిథుల సమక్షంలో మహతి అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య దాసరి చంద్రమౌళి కి వారు చేస్తున్న సాహిత్య సేవను, తెలుగు భాషాభివృద్ధికి వారు చేస్తున్న కృషికి అభినందిస్తూ మహతి కవి భూషణలి పురస్కారం ప్రధానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో మహతి అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య, పొర్ల వేణు గోపాలరావు, యనమండ్ర వరలక్ష్మి, డి ఎస్ వి మహాలక్ష్మి, దొంతరాజు విజయలక్ష్మి,ముక్కాసత్యనారాయణ,కామేశ్వర రావు,మధు మురళి తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న దాసరి చంద్రమౌళికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి..

**బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి**



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొన దానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్ధల వల్ల వేరుగా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడిని సందర్శించిన సూపర్వైజర్ ఝాన్సీ రాణి



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి సోమవారం మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రత, మెనూ ప్రకారం వంటలు, పిల్లలకు పోషకహారాలు అందించే విషయంపై వివరాలు తెలుసుకొని పలు రిజిస్టర్లను పరిశీలించారు.కాసేపు పిల్లలతో ముచ్చటిచ్చిన ఆమె కేంద్రంలో పేర్లు నమోదైన పిల్లలు అందరూ హాజరయ్యేలా చూడాలని అంగన్వాడి టీచర్ విమల కి ఆయాను ఆదేశించారు.

## సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో మంత్రుల సహా పంక్తి భోజనం..



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సహా పంక్తి భోజనం చేశారు. బల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ - ఎల్లమ్మ ఇంట్లో భోజనం చేసారు. శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని థానాజే వాకడే తదితరులు భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ.. కుటుంబ సభ్యులను దీవించి శాలువాలతో సత్కరించి, నజరానా అందించారు.

### సాగునీటి పారుదల శాఖ అధికారులకు ప్రభుత్వ స్థలాల

# జాబితాను వెంటనే అందజేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.**
నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌదలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్ సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కాగర్ ఆదివాసీల అంతం కోసమే...

**తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు**



**కొత్తగూడ ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి**
ఆదివాసీ ల భూభాగం లోని అడవి బిడ్డల కాళ్ళ కింద ఉండబడిన వనరులను,విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు,సిద్ధపడి బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల ఆవాస నివాస ప్రాంతం లోకి మిల్టరీ,సి ఆర్ పి యఫ్,కొబ్రా,బ్లాక్ కామోండో బాలగాలను దించి ఆదివాసీల స్వేచ్ఛకు భంగం వాటిల్లే విధంగా,ఇష్టా రాజ్యాంగ ఆదివాసీల పై ఉచ్చకోత కోస్తుందని, పౌర హక్కుల ను కాలరాస్తూ, అల్లకల్లోలం సృష్టిస్తూ ఆదివాసీలని అంతం చేయాలనే కుయుక్తులు పన్నుతుందని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దమణ కాండను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందని, ఆదివాసుల పై వనరుల దోపిడీ కోసం జరుగుతున్న దుచర్యలను యావత్ పౌర సమాజం ముక్తాఖంఠం తో వ్యతిరేకించి ఆపరేష్ కగార్ ను నిల్పివేసే వరకు తమ నిరసన ను తెలిపాలని కర్రే గుట్టలనుండి సాయుధ బలగాలను వెంటనే వెనుకకు రప్పించెందు కు హక్కుల సంఘాలు,బిజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని ఈ రోజు కొత్తగూడ గ్రామ పంచాయితీ ఆవరణములో మండల అధ్యక్షులు ఈక విజయ్ అధ్యక్షతన జరిగిన కగార్ వ్యతిక సమావేశం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు డిమాండ్ చేశారు సమావేశం లో పూనెం సురేందర్,ఈక సాంబయ్య,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,బంగారు సారంగా పాణి,భూపతి రమేష్ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఎంఎల్ఎస్ పాయింట్ ని పరిశీలించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**జనగామ (కొడకండ్ల) ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల లోని ఎం ఎల్ ఎస్ పాయింట్ ని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) రోహిత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సరైన తూకం తో నిర్ణీత గడువు లోగ చౌక ధరల దుకాణం కి సన్న బియ్యం చేరాలని అర్హులైన లబ్ధిదారులకు సన్నబియ్యం అందాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొడకండ్ల మండలం లోని ఐకేపీ,పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను,ఏడునూతల ఐకేపీ, కడగుట్టతండా లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని ఎలాంటి ఆలస్యం చేయకూడదని, కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే ఒపీఎం ఎస్ లో నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాలకుర్తి లోని వల్మిడి, శాతపురం, దర్దేపల్లి లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట కొడకండ్ల తహసిల్దార్ కోలా చంద్రమోహన్, మార్కెటింగ్, సివిల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుపై దాడి

**సొంత పార్టీ నాయకులే దాడి చేసినట్లు ఆరోపణ**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని భార్య**





**పరకాల, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.**
సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ సమావేశానికి హాజరై తన నివాసానికి తిరిగి వస్తుండగా నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో ఉన్న రైస్ మిల్ వద్ద ఒక ఆల్టో కారు, పల్సర్ బైక్ పై నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోనే వెంకటేష్ లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ను అటకాయించి అతనిపై బండలు వేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని, తన భర్తకు వారితో ప్రాణహాని ఉందని, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ భార్య నర్సక్క పల్లి ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుంటాడని ఆయన పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని అలాంటి వ్యక్తిపై ఈరోజు తన పార్టీలోని వ్యక్తుల దాడి చేయడం తీవ్ర విషాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో తన భర్తకు ప్రాణహాన్ని ఉందని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని.**

నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

# పాలకుర్తిలో కోవర్టు రాజకీయాలు ఇక సాగనివ్వం

**మచ్చలేని నాయకులపై విమర్శల?**

**రాయపర్తి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్.**

**పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో వచ్చిన మాతృమూర్తి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి**




**రాయపర్తి ,ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.**
పాలకుర్తి నియోజకవర్గం లో కోవర్టు రాజకీయాలను ఇక సాగనివ్వబో మని రాయపర్తి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ హెచ్చరించారు. మంగళవారంరాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఏ మహేష్,ల నిరాధారమైన వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతు అగ్రరాజ్యం అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్తగారి ఊరైన చర్లపాలెం తో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు అన్నారు. ఝాన్సీ రెడ్డి రాకతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న దయాకర్ రావు ఆమె పౌరసత్వాన్ని అడ్డుకోవడంతో తన వారసత్వాన్ని (ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి) ఎన్నికల బరిలోకి దించి రాజకీయ ఉద్దండుగా గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావును మట్టి కరిపించిన విషయాన్ని జీర్ణించుకోలేని దయాకర్ రావు తన చెంచాలతో ఝాన్సీ రెడ్డి కుటుంబం పై నిందారోపణలు చేస్తున్నారు అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కుట్రలు కుతంత్రాలతో అధినేతల పంచన చేరే దయాకర్ రావు ఇప్పుడు కూడా పాలకుర్తి నియోజకవర్గం లో మళ్లీ అటువంటి కుట్రలకు తన అనుచరులతో తెరతీస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు. తాను పుట్టిన చర్లపాలెంలో ప్రజలందరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మర్చిపోయి మాట్లాడడం సరికాదు అన్నారు.తిరుపతి రెడ్డి ఝాన్సీ రెడ్డి రాకకు ముందు ఏనాడైనా నువ్వు రాజకీయాల్లో ఉన్నావా? కనీసం వార్డు మెంబర్ గానైనా గెలిచావా? అంతకు ముందుకు నీ ఊర్లో కనీసం నీకు ఓటు హక్కు ఉందా.? కనీసం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నీకు ఉందా,? నిన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది అమ్మ ఝాన్సీ రెడ్డి కాదా...? నువ్వు ఒంటరిగా ఉన్నప్పుడు గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించుకో...? రాజకీయ ప్రాబల్యం లేని కొంతమంది రాజకీయ నిరుద్యోగుల ను వెంటబెట్టుకొని కన్నతల్లి వంటి ఝాన్సీ రెడ్డి పై తిరుగుబాటు జెండా ఎగరవేస్తానంటే నీ పతనం నువ్వే మొదలు పెట్టుకుంటూ%అ%% ఉన్నావన్న సంగతి మర్చిపోకు. నీ మాయ మాటలు గారడి ఝాన్సీ రెడ్డి పై నిందారోపణలు చేయడం ఎంతవరకు సమంజసం...? ఎర్రబెల్లి డబ్బు సంచులకు ఆశపడి దయాకర్ రావు కు వొంగి దండాలు పెట్టే నువ్వా మా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల ను విమర్శించేది? పాలకుర్తి నియోజకవర్గం లో నిన్ను పరిగెత్తించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్న సంగతి మర్చిపోకు....? ఎర్రబెల్లి దయాకర్ రావు తొత్తులుగా మారిన తిరుపతిరెడ్డి, పి ఎ మహేష్ ల బాగోతాలను విజ్ఞులైన పాలకుర్తి ప్రజలందరూ గమనించాలి. ప్రజాసేవయే పరమావధిగా అహర్నిశలు పాలకుర్తి ప్రజల బాగోగుల కోసం నిద్రాహారాలు మానుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేస్తున్న దయాకర్ రావు చెంచాలకు సరైన సమయంలో సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలోరాయపర్తి మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమారస్వామి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహమూద్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు తీగల సాయిలు,కందికట్ల యాకయ్య,బన్నా నాయక్,నరసింహుల రా%శీ%మూర్తి, దేదావత్ రామ నాయక్,ఉబ్బని నవీన్,ఎల్లయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 139 వ మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలి

**ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు**

**కొత్తగూడ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ అంబేద్కర్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ మండల కేంద్రంలో 139వ మే డే పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,అదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నివరించాలని పి రాజమల్లు, పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్టు చర్యలతో పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని ఆయన అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐ వెంకన్న, డిమాండ్ చేశారు. 139 వ మే డే ను గ్లోబల్ పెట్టుబడి తప్ప గ్లోబల్ శివశక్తిని కాదని మేడే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. లి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. దేశంలోని కార్మికులందరికి పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని ఆయన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వచ్ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చికాకు అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో గ్రామ గ్రామీణ మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు మహబూబాబాద్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న ఐలబోయిన నరేష్ కల్తీ రమణయ్య తాళ్ల పెల్లి ప్రభాకర్ కృష్ణ ధర్మపాషా గుగులోతు రమేష్ పాల్గొన్నారు.




## ఏజెన్సీలో ఇందిరమ్మ ఇండ్లు

# ఆదివాసులకే ఇవ్వాలి

**- గిరిజనులు సాగుచేస్తున్న భూములకు**

**భూ భారతిలో పట్టాలు ఇవ్వాలి**

**- తాహశీల్దార్ కు మెమొరండం**

**అందించిన ఆదివాసి సంక్షేమ పరిషత్**



**వెంకటాపురం,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల తాహశీల్దార్ లక్ష్మీ రాజయ్యను మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ బృందం కలిసి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని,భూ భారతిలో ఏజెన్సీ ప్రాంత గిరిజనేతరులకు భూమిపై హక్కు పట్టాలు కల్పించకుండా ఆదివాసులకు మాత్రమే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని మెమో రాండం ఇవ్వటం జరిగింది.అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతంలో ఎల్.టి.ఆర్,1/70 చట్టాలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇండ్లు గిరిజనేతరులకు కాకుండా ఆదివాసులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి అనేది 1/70 చట్టాన్ని ఉల్లంఘించి బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం వల్ల ఆదివాసి చట్టాలకు తూట్లుపొడిచి గిరిజననేతరులకు పట్టాలు ఇచ్చారని,వాటిని రద్దు చేయాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వకుండా నిలుపుదల చేసి ఆదివాసులకు మాత్రమే భూ భారతీ అమలు చేసి సాగులో ఉన్న ఆదివాసుల అందరికీ పట్టాలి ఇవ్వాలని ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయడానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ పును కుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బొగ్గుల సమ్మయ్య,శ్యామల వెంకటేశ్వర్లు,ఉయిక గోపి,శ్యామల వంశీ,కనితి శేషు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాల్ ఆపరేటర్ మృతి

**వెంకటాపురం,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన వ్యక్తి ఐదు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లి మంగళవారం గుర్తుపట్టలేని రీతిలో మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా..మండల కేంద్రంలోని జక్కుల వారి వీధి నివాసి అయిన వాసం రవి కిరణ్ కుమార్ మిషన్ భగీరథ వాల్ ఆపరేటర్ గా పనిచేస్తుంటాడు.ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు.ఈనెల 24న మధ్యాహ్న సమయంలో మిషన్ భగీరథ నీరు వదిలిపెట్టి తిరిగి వస్తానని తల్లి వాసం సాలమ్మకు చెప్పి ఇంటి నుండి మోటార్ సైకిల్ మీద వెళ్లిన మనిషి తిరిగి రాలేదు.అతనికోసం అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో 25 శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.మృతుడైన వాసం రవికిరణ్ కుమార్ తన ఆరోగ్యం బాగు లేనప్పటికీ మిట్ట మధ్యాహ్నం ఎండలో ఇంటి నుండి బయలుదేరి వెళ్లడం వలన వడదెబ్బకు గురై అస్వస్థతతో వి.ఆర్.కె పురం గ్రామ శివారులోని పాలెం ప్రాజెక్టు కాలువ సమీపంలో పడిపోగా,అది నిర్మానుష్య ప్రదేశమై ఎవరు చూడకపోవడంతో మృతుడు చనిపోయినట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని,మృతదేహాన్ని చూసిన వాసం సాలమ్మ తన కొడుకుదేనని గుర్తించడంతో ఆమె ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# చెర్లపాలెంలో చెల్లని పైసా తిరుపతిరెడ్డి

### పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో వచ్చిన మాతృమూర్తి ఝాన్సీ రెడ్డి




**జనగామ (కొడకండ్ల) ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** చెర్లపాలెంలో చెల్లని పైసా తిరుపతిరెడ్డి అని, పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో వచ్చిన మాతృమూర్తి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అని కాంగ్రెస్ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, పార్టీ అధికార ప్రతినిధి కొడకండ్ల వ్యసాయ మార్కెట్ డైరెక్టర్ దేశగాని నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మహేష్, సిగ్నేచర్ స్టూడియో ఉపేందర్ ల వ్యాఖ్యలను ఖండించారు. అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్తగారి ఊరైన చర్లపాలెంతో పాటు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఝాన్సీ రెడ్డి రాకతో గుండెల్లో రైళ్లు పరిగెట్టిన దయాకర్ రావు ఆమె పౌరసత్వాన్ని అడ్డుకోవడంతో తన కోడలు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని ఎన్నికల బరిలో దించి రాజకీయ స్వయం ప్రకటిత ఉద్దండుగా గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావును మట్టి కరిపించిన విషయాన్ని జీర్ణించుకోలేని దయాకర్ రావు తన చెంచాలతో ఝాన్సీ రెడ్డి కుటుంబం పై నిందారోపణలు చేపిస్తున్నారని అన్నారు. తన స్వగ్రామం చర్లపాలెంలో ఎవరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మర్చిపోయి తిన్నింటి వాసాలు లెక్క పెట్టే దద్దమ్మ తిరుపతిరెడ్డి అని అన్నారు. యూట్యూబ్ జర్నలిస్ట్ ఉపేందర్ స్థాయిని మరిచి మాట్లాడితే మర్యాద దక్కదు జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రజామోదంతో గెలిచిన పాలకుర్తి ఎమ్మెల్యే పై నీ ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ అన్నారు. దయాకర్ రావు కు తొత్తులుగా మారిన తిరుపతి రెడ్డి, జర్నలిస్టు ఉపేందర్, పి.ఏ మహేష్ ల బాగోతాలను విజ్ఞులైన పాలకుర్తి ప్రజలందరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాయపురం ఉప్పలయ్య, బత్తుల వెంకన్న, గుంటుక శ్రీకాంత్, గొల్లపల్లి దేవేందర్, నాయిని కనకయ్య పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**బయ్యారం, , ఏప్రిల్ 29. ప్రజా జ్యోతి** బయ్యారం మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,మండల యూత్ అధ్యక్షులు,మండ నాగరాజు కలిసి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ నీ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయ్ భాను చిబ్,జక్కిడి శివ చరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


# మూతపడిన బార్ లకు డ్రా పద్ధతిలో ఎంపిక

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన నాలుగు 2బీ బార్ లకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ గాను వచ్చిన 491 దరఖాస్తు అభ్యర్థుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా నాలుగింటిని మంగళవారం ఎంపిక చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వచ్చిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో నాలుగు బార్ లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

**ఆత్మకూరు, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. ఆత్మకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన కొమ్ముల నగేష్ (25) ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో తన చెల్లెలు పెళ్లి రోజు సందర్భంగా నీరుకుళ్ళ గ్రామానికి వెళ్ళాడు. కార్యక్రమం ముగించుకొని నీరుకుళ్ళ నుండి పసరగొండ కు టూ వీలర్ పై వెళుతుండగా మంగళవారం తెల్లవారు జామున జాతీయ రహదారిపై దర్గా సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని భారీ వాహనం ఢీ కొట్టడంతో నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు 100 డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎంజీఎం తరలించారు. మృతుని తండ్రి సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## తెలంగాణా ఉద్యమకారులను ఆదుకోండి.. ఏసుమల్ల రాజశేఖర్..

**గార్ల,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ రోజు ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కు హాజరైన తెలంగాణ ఉద్యమకేరటం శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మానవ హక్కుల పరిరక్షణ సంస్థ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఏసుమల్ల రాజశేఖర్ ఈ సందర్భంగా వారినిశాలువాతో వారిని సన్మానించారు.ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న వారికి తెలంగాణ ఏర్పాటులో కీలకంగా ఉన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదేవిదంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం లలో తెలంగాణ ఉద్యమ కారులకు ముందు వరుసలో అవకాశాలు కల్పించాలని వారిని కోరారు.దీని విషయమై అద్దంకి దయాకర్ గారు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఉద్యమకారులకు తగు న్యాయం చేస్తానని,రాబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు తెలంగాణ ఉద్యమకారులు తీపి కబురు వింటారు అని ఆయన తెలియజేశారు.

# హనుమాన్ దీక్షలో భక్తులు భక్తి శ్రద్దలతో దేవుణ్ణి ప్రార్థించాలి

**పాలకుర్తి ఏప్రిల్ 29/ ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలోని వాటి మీది హనుమాన్ స్వామి ఆలయంలో హనుమాన్ స్వామికి చందన వేసి దీక్ష తీసుకునే స్వాములకు మంగళవారం గురు స్వామి రాపోలు రాము ఆధ్వర్యంలో 21 రోజు దీక్ష తీసుకునే స్వాములకు మాల ధారణవేసినారు. మాలాదరణ వేసుకున్న స్వాములు 21 రోజులు వరకు భక్తి శ్రద్ధలతో దేవుని ధ్యానించి,నియమా నిష్ఠలతో ఉండాలని నూతనంగా మాలలు వేసుకున్న స్వాములకు తెలిపారు. హనుమాన్ దీక్షలు తీసుకున్న స్వాములు సామరాంరెడ్డి గుడ్ల రాజు,నరబోయిన రమేష్, జీడీమహేష్,నిరంజన్, మామిడ్ల వీరస్వామి,దుంపల రామూర్తి,ఉదయ్ కుమార్, కొమ్ము రాము,పుట్ట సంపత్ వసూరి యశ్వంత్, నంద్యాల హేమంత్,వెంకట్రావ్ స్వాము లు.పాలొగొన్నారు.

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 29**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైశాఖమాసం వసంత రుతువు ఉత్తరాయణం శుక్ల విదియ కృత్తిక నక్షత్రం మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా కోట గుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు గ్రామదేవతలకు హారతి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, పాణిగంటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను సన్మానించిన బొచ్చు కోమల





**పరకాల, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి.**
హైదరాబాదులో జరిగే తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి , ప్రియదర్శిని -2025 కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రివర్యులు సీతక్క ,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ , యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల- జెమిని. వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు, ప్రభుత్వం నిర్వహించే అనేక రకాల పథకాలు స్త్రీలకు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధాల కమిటీలలో మహిళలకు చోటిస్తూ మహిళల అన్ని రంగాలలో ఎదుగుదలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మహిళ నాయకులు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మ కంటి రుద్రమదేవి, బొచ్చు సలీమా, బండి అంజలి, బొచ్చు అనూష, బొచ్చు ప్రవీణ, ఈదునూరి స్వప్న, బొచ్చు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి...

## రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)**
వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీసీఎల్ ఏ.డి.ఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసీపి మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్నకొండలో చలివేంద్రం ఏర్పాటు...



**చొప్పదండి, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం ఆర్నకొండగ్రామంలోమంగళవారం గ్రామ ప్రజలు, యువత అందరూ కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మచ్చ రమేష్,గడ్డం తిరుపతి రెడ్డి, తాళ్లపెల్లి రవి,చాతర్ల శ్రీనివాస్, ఎనగందుల వేణు,గోపు వెంకట్ రెడ్డి,పిట్ట మనోహర్, సోమిడి అనిల్, పూసల మహేష్,తమ్మడిలచ్చయ్య, ఇరుకుల్ల శంకర్, వాసుదేవ్,కుక్కలబాబు,గర్షకుర్తి లచ్చయ్య,దామెర మధుసూదన్ రెడ్డి,నాయిని కాంతయ్య, మొదుంపెల్లి అజిత్,పసుల అనిల్,రాపర్తి రాజు, గర్శకుర్తి సునీత, మోదుంపెల్లి ఉదయ్,సొమిడి అరుణ్,కుక్కలకృపాకర్,అజయ్,తమ్మడి లక్ష్మణ్,తాల్లపెల్లి కొముర య్య, తమ్మడి శంకర్,అవుసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే నిర్వాహకులపై కటిన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్




**పాలకుర్తి ఏప్రిల్ 29 / ప్రజా జ్యోతి**
మండలంలోని శాతపురం, తొర్రూర్, దర్దేపల్లె వాల్మిడి గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను మంగళ వారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని ధాన్యం విక్రయదారులకు తెలిపారు. ధాన్యం పండించిన రైతులను ఇబ్బంది పెడితే ధాన్యం విక్రయదారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం విక్రయ కేంద్రాల సుదర్శనలో తహసిల్దార్ నాగేశ్వరచారి, ఆర్ ఐ రాకేష్, ధాన్యం విక్రయ కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## 4 నుండి 20 తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీ ల ఏర్పాటు

### గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు



**గార్ల,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం సమావేశంలో అ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు పాల్గొని మాట్లాడారు. మహ-బాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు జె. భరత్ చంద్రారెడ్డి అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి ,పొట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి,రాష్ట్రాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నాడని అన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసిందని సంక్షేమ పథకాలను క్షేత్ర స్ధాయిలలో ప్రజలలోకి తీసుక వెళ్ళాలని తెలిపారు. మే నెల 4వ తేదీ నుండి 20వ తేదీ వరకు కాంగ్రెస్ బూత్ కమిటీ లు,గ్రామ శాఖ, మండల కమిటీ ల ఏర్పాటు కు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య హజరుకానున్నట్లు తెలిపారు.

## మొక్కజొన్న రైతులు ఆధారాలతో రండి

**వెంకటాపురం,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంటవేసి నష్టపోయిన రైతులు కంపెనీల వద్ద నుంచి తీసుకున్న పెట్టుబడి సహాయం ఆధారాలను తీసుకొని బుధవారం10:30గంటలకు పాత్రపురం రైతు వేదిక వద్దకు రాగలరని తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య,మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ సంయుక్తంగా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.